# టెక్నాలజీ తోడవడంతో కొత్తపుంతలు తొక్కుతున్న హుమానిటీస్ పరిశోధనలు

సాంప్రదాయ మానవీయ శాస్త్రాల పరిశోధనలు, లోతైన అధ్యయనాల్లో డిజిటల్ టెక్నాలజీని వాడుకోవడాన్ని 'డిజిటల్ మానవీయశాస్త్రం' లేదా 'డిజిటల్ హుమానిటీస్'గా అర్థం చేసుకోవాలి. డిజిటల్ వనరులను ఉపయోగించి హుమానిటీస్ విభాగాలను అధ్యయనం చేయడంతో పాటు పలు విభాగాల సహకారంతో పరిశోధనలు, బోధనలు, ముద్రణలు చేయడాన్ని "డిజిటల్ హుమానిటీస్"గా నిర్వచిస్తారు. హుమానిటీస్ పరిజ్ఞాన పరిధి పుస్తకాల ముద్రణ, పంపిణీలను దాటి విస్తృతం కావడానికి నేటి ఆధునిక శాస్త్రసాంకేతిక విప్లవం డిజిటల్ హుమానిటీస్ రూపంలో తోడవడం గత కొన్ని ఏండ్లుగా జరుగుతూ వస్తున్నది. హుమానిటీస్ పరిశోధనలతో బోధనలో నవ్య విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోవడంతో సాంస్కృతిక వారసత్వం, డిజిటల్ సంస్కృతులు ప్రభావితం అవుతున్నాయి. మానవీయ శాస్త్ర పరిశోధనలు, లోతైన అధ్యయనాల్లో టెక్నాలజీ దూరి పోవడంతో హుమానిటీస్ విభాగాలు నూతన రూపాలను సంతరించుకుంటున్నాయి. హుమానిటీస్ డాటా వివరాలను కంప్యూటర్ అనువర్తనాలతో అధ్యయనాలు, విశ్లేషణలు, పరిశోధనలు, బోధనలు, శోధనలు చేయడానికి డిజిటల్ ఈ-టెక్నాలజీ దోహదపడుతూ మరో నూతన డిజిటల్ హుమానిటీస్ రంగం ప్రారంభమైందని గమనించాలి.

## డిజిటల్ హుమానిటీస్ పితామహుడు:

1946లో రాబర్ట్ బూసా (డిజిటల్ హుమానిటీస్ పితామహుడు, ఫాదర్ ఆఫ్ డిజిటల్ హుమానిటీస్) ప్రారంభించిన డిజిటల్ హుమానిటీస్ లేదా హుమానిటీస్ కంప్యూటింగ్ క్షేత్రంలో దినదినం ప్రాచుర్యాన్ని పొంది నేడు హుమానిటీస్ బోధన, పరిశోధన, అధ్యయన రంగాలు పెను మార్పులకు శ్రీకారం చుడుతున్నాయి. భాషలు, చరిత్ర, మతపరమైన అధ్యయనాలు, ఫిలాసఫీ, ఆర్ట్, హిస్టరీ, న్యాయశాస్త్రం, అంతర్జాతీయ సంబంధాలు, లింగ – మహిళా అధ్యయనాలు, కళలు, సంగీతం, ఆధునిక భాషలు, సాహిత్యం లాంటి విభాగాలు డిజిటల్ హుమానిటీస్ పరిధిలో అధ్యయనం చేయబడుతున్నాయి. హుమానిటీస్ సమాచార సేకరణ, విశ్లేషణ, డాటా విశ్లేషణ, డిజిటల్ సమాచార ప్రక్రియలను డిజిటల్ హుమానిటీస్ చర్చిస్తుంది. డిజిటల్ టెక్నాలజీ, కల్చర్‌లను అనుసంధానం చేయడాన్ని డిజిటల్ హుమానిటీస్ విభాగంగా పేర్కొన వచ్చును. నేడు కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగించి విజువల్ ఆర్ట్, మ్యూజిక్‌లను విశ్లేషించే పరిశోధనలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి.

డిజిటల్ హుమానిటీస్ కోర్సులు:

డిజిటల్ హుమానిటీస్ అధ్యయనానికి పలు విశ్వవిద్యాలయాలు డిగ్రీ, పిజీ కోర్సులు అమలులోకి తేవడం జరిగింది. డిజిటల్ హుమానిటీస్ పట్టాలు పొందిన యువతకు డిజిటల్ క్యూరేటర్స్, పరిశోధన రంగాలు, బోధన రంగాలు, సాంకేతిక సమాచారాల రంగాలు, డాటా సైంటిస్టులు, వెబ్ డిజైనింగ్, గేమ్ డిజైనింగ్, సమాచార ఆర్కిటెక్ట్ రంగాల్లో ఆకర్షణీయ ఉద్యోగాలు వెలువడుతున్నాయి. మానవీయ శాస్త్ర డాటా విశ్లేషణ, సామాజిక మాధ్యమాలు, సౌండ్, వెబ్ అండ్ ఇమేజ్ ఆర్కీవ్స్ విభాగాలను అర్థం చేసుకోవడానికి కూడా డిజిటల్ హుమానిటీస్ తోడ్పడుతున్నది. డిజిటల్ హుమానిటీస్ విభాగపు ఆసక్తికర అనువర్తనాల్లో పెలాజియోస్ కామన్స్, టోపోస్ టెక్స్ట్, మ్యాపింగ్ జూవిష్ యల్‌ఏ, విజ్యువలైజింగ్ పాలిటిక్స్, యన్‌వైయూ స్మార్ట్ సిటీస్ లాంటి ఆధునిక ప్రయోజనాలు వస్తాయి.

## డిజిటల్ హుమానిటీస్ ప్రాధాన్యం:

సాంప్రదాయ మానవీయ శాస్త్రానికి టెక్నాలజీ రంగులు అద్దడంతో శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాల నూతన దృక్కోణం పూర్తిగా మారిపోయింది. ఆధునిక హుమానిటీస్ అధ్యయనం డిజిటల్ వెలుగులు సోకేసరికి డిజిటల్ హుమానిటీస్ అనబడే నూతన అధ్యయన గవాక్షాలు తెరుచుకొని అభిరుచి కలిగిన యువతను ఆకర్షిస్తున్నది. డిజిటల్ హుమానిటీస్ విభాగంలో యూజీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన యువతకు నేడు పలు కొత్త ఉద్యోగ దారులు తెరుచుకొని అర్హులను ఆహ్వానిస్తున్నాయి. టెక్నికల్ రైటర్స్, డాటా జర్నలిస్ట్ లాంటి నూతన ఉద్యోగ మార్గాలు వెలిసాయి. హుమానిటీస్ రంగంలో పరిశోధనలు కొత్త పుంతలు తొక్కడానికి 'హుమానిటీస్ కంప్యూటింగ్' వైపు చూస్తున్నారు. డిజిటల్ హుమానిటీస్ కోర్సులు పూర్తి చేసిన యువతకు 'ప్రాక్టికల్ హార్డ్ స్కిల్స్' పట్ల పట్టు సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు సులభమవుతున్నాయి. అనేక యూనివర్సిటీలు పలు రకాల డిజిటల్ హుమానిటీస్ కోర్సులు ప్రారంభించడం, ఈ రంగంలో నైపుణ్యత సాధించిన యువతకు సరైన ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు కల్పించడం నేడు జరుగుతున్నది.

సాంప్రదాయ మానవీయ శాస్త్రం, కంప్యూటర్ టెక్నాలజీ లేదా డిజిటల్ టెక్నాలజీల కలయికతో ఉత్పన్నమైన నవ్య విభాగంగా 'డిజిటల్ హుమానిటీస్' రంగం రేపటి మానవీయ శాస్త్రానికి ఆధునిక హంగులు చేకూర్చుతున్నదని గమనిస్తూ విశ్వవిద్యాలయ యువత ఆ రంగంలో ఉన్నత విద్యను అభ్యసించి, పరిశోధనా రంగంలో లేదా సంబంధిత ఉద్యోగాల్లో స్థిరపడడానికి కృషి చేయాలని కోరుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## కారు గెలాక్సీ ప్రారంభించిన మంత్రి పువ్వాడ



ఖమ్మం, జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం మమతా హస్పిటల్ రోడ్డులో ప్రోపరైటర్లు మహ్మద్ ఇంతియాజ్, మహ్మద్ షకీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కారు గెలాక్సి ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుధా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మైనార్టీ నాయకులు షౌకత్ ఆలీ, షంషుద్దిన్, నాయకులు కార్యకర్తలు తదితురులు పాల్గోన్నారు.

## 2022లో గణనీయంగా పెరిగిన జీఎస్టీ వసూళ్లు

న్యూఢిల్లీ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : గతేడాది 2022 చివరి నెల డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు గణనీయంగా వృద్ధి చెందాయి. క్రితంఏడాది ఇదే నెలతో పోల్చితే 15 శాతం పెరుగుదలతో రూ.1.49 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక నవంబర్ 2022 వసూళ్లు రూ.1.46 లక్షల కోట్లతో పోల్చితే 11 శాతం మేర పెరుగుదల నమోదయ్యింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆదివారం గణాంకాలు విడుదల చేసింది. కాగా 2022లో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయి. ఏప్రిల్‌లో రికార్డ్ స్థాయిలో సుమారు రూ.1.68 లక్షల కోట్లుగా నమోదయ్యింది. ఇప్పటివరకు ఇదే అత్యధికం కాగా.. అక్టోబర్‌లో రెండవ అత్యధికం రూ.1.52 లక్షల కోట్లుగా నమోదయ్యింది.డిసెంబర్ జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.26,711 కోట్లు, స్టేట్ జీఎస్టీ రూ.33,357 కోట్లు, ఐజీఎస్టీ రూ.78,434 కోట్లుగా ఉందని వెల్లడించింది. ఇక ఐజీఎస్టీ నుంచి సీజీఎస్టీకి రూ.36,669 కోట్లు, ఎస్‌జీఎస్టీకి రూ.31,094 కోట్లు చొప్పున కేంద్ర ప్రభుత్వం సెటిల్ చేసినట్టు ఆర్థికశాఖ పేర్కొంది.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే అరూరి



ఖమ్మం, జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలోని శ్రీ సీతారాచంద్ర స్వామి వారిని ఉత్తర ద్వారమున కుటుంబ సమేతంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సనీదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలో వరంగల్ జిల్లా ప్రజానీకం, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ సీతారామచంద్ర స్వామి వారిని వేడుకున్నట్లు వారి తెలియజేశారు.

## నాగోబా జాతర ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం ప్రారంభం

ఆదిలాబాద్ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ఆదివాసీల ఆరాధ్యదైవమైన నాగోబా జాతర ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం ప్రారంభమైంది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామం నుంచి 110 మంది మెస్రం వంశస్తులు కంకణం ధరించి జన్నారం మండలం కలమడుగులోని గోదావరి వద్దకు కాలినడకన బయలు దేరారు. వీరు ఐదు మండలాలు, 18 గ్రామాలు , 22 మారుమూల గ్రామాల మీదు గా గోదావరి హస్తినమడుగు వరకు 125 కి మీ ప్రయాణించి 10వ తేదీన గోదావరి వద్ద కు చేరుకుంటారు.హస్తిన మడుగు వద్ద పవిత్ర గోదావరి కి పూజ చేసి గంగా జలాలు సేకరించనున్నారు. ఈనెల 12 న తిరిగి కేస్లాపూర్ కు చేరుకొని 17 న ఇంద్రవెల్లి మండలంలోని ఇంద్ర దేవి పూజ అనంతరం తిరిగి నాగోబా ఆలయానికి చేరుకుంటారు. ఈ నెల 21న నాగోబా విగ్రహానికి గంగతో జలాభిషేకం అనంతరం జాతర ప్రారంభం కానుందని నిర్వాహకులు వెల్లడించారు. దాదాపు మూడు లక్షల మందికి పైగా వచ్చే భక్తుల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## అనుకున్నది ఒక్కటి.. అయిందొకటి! బోల్తా పడ్డావులే బుల్ బుల్ పిట్టా'

### –పొట్టోడిని పొడుగోడు కొడితే పొడుగోడిని పోచమ్మ కొట్టిందంట'

హైదరాబాద్ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటి నుంచి తరచుగా ఒక సామెత వినపడుతుంది. 'పొట్టోడిని పొడుగోడు కొడితే పొడుగోడిని పోచమ్మ కొట్టిందంట' అనేది ఆ సామెత. అదేమిటోగానీ ఆ సామెత ఇప్పుడు కేసీఆర్‌కే వర్తిస్తోంది. స్టింగ్ ఆపరేషన్ ద్వారా కొన్నేళ్ల క్రితం ఓటుకు నోటు కేసులో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును, ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఇరికించి పైచేయి సాధించిన కేసీఆర్... ఇప్పుడు అదే స్టింగ్ ఆపరేషన్ ద్వారా ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో భారతీయ జనతా పార్టీ పెద్దలను ఇరికించాలని చూశారు. అయితే కథ అడ్డం తిరిగింది. 'అనుకున్నది ఒక్కటి.. అయిందొకటి! బోల్తా పడ్డావులే బుల్ బుల్ పిట్టా' అన్నట్టుగా కేసీఆర్ పరిస్థితి ఇప్పుడు మారింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు బాధ్యతను సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీచేయడంతో చంద్రబాబును, రేవంత్ రెడ్డిని దొరకపుచ్చుకున్నట్టుగా బీజేపీ కేంద్ర పెద్దలను కూడా దొరకపుచ్చుకోవాలని అనుకున్న కేసీఆర్ ఇప్పుడు తానే ఇరుక్కుపోయారు. కేసీఆర్ ప్రదర్శించిన అత్యుత్సాహం ఆయనకు శాపంగా మారబోతోంది. ఓటుకు నోటు కేసులో నామినేటెడ్ సభ్యుడు స్టీఫెన్సన్ ఇంట్లో రేవంత్ రెడ్డి ఉండగానే ఏసీబీ అధికారుల స్టింగ్ ఆపరేషన్ వీడియోలను మీడియాకు లీక్ చేసినట్టుగా ఇప్పుడు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో కూడా నిందితులు ఫామ్ హౌస్‌లో ఉన్నప్పుడే వీడియోలు కొన్నింటిని లీక్ చేశారు. ఈ అత్యుత్సాహం వల్ల కేసీఆర్ జుట్టు ఇప్పుడు సీబీఐ చేతికి చిక్కింది. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఫామ్ హౌస్‌లో తాము స్టింగ్ ఆపరేషన్ నిర్వహించినట్టు సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర సంఘటన జరిగినప్పుడు మీడియాకు చెప్పారు. దీన్నిబట్టి ఆ సంఘటనకు సంబంధించిన వీడియోలు దర్యాప్తు అధికారుల వద్ద మాత్రమే ఉండాలి. ఆ తర్వాత దర్యాప్తు అధికారులు సదరు సాక్ష్యాలను న్యాయమూర్తికి మాత్రమే అందజేయాలి. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ ఇందుకు విరుద్ధంగా సదరు వీడియో ఫుటేజ్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు, జాతీయ నాయకులకు, మీడియాకు అందజేయడమే కాకుండా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మరీ ఆ విషయం ప్రకటించారు. ఇదే విషయాన్ని హైకోర్టు న్యాయమూర్తి తన తీర్పులో ప్రముఖంగా ప్రస్తావించారు. కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలు ముఖ్యమంత్రికి ఎలా చేరాయి? ఎవరు అందజేశారు? అన్నది మిస్టరీగా మారిందని తీర్పులో వ్యాఖ్యానించారు. దీంతో ఈ మిస్టరీని ఛేదించే అధికారం, అవకాశం సీబీఐకి లభించింది. హైకోర్టు తీర్పు కారణంగా ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నాలు జరిగాయా లేదా అన్నది తేలడానికి ముందే సాక్ష్యాధారాలు ముఖ్యమంత్రికి ఎలా చేరాయి? అన్నది తేలాల్సి ఉంటుంది. ఇందుకోసం సీబీఐ అధికారుల ముందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వంపై కేసీఆర్ యుద్ధం చేస్తున్నందున సీబీఐని అడ్డుపెట్టుకొని కేంద్ర పెద్దలు ఇప్పుడు కేసీఆర్‌తో ఆడుకొనే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం సీబీఐ అధికారులు త్వరలోనే కేసీఆర్‌కు సమన్లు జారీ చేస్తారు. ఈ కేసులో సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సిట్‌కు నేతృత్వం వహించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌ను కూడా సీబీఐ అధికారులు విచారించే అవకాశం ఉంది. తనపై అవాస్తవ ఆరోపణలు చేసిన వారు పర్యవసానాలు అనుభవించక తప్పదని ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న బీజేపీ అగ్రనేత బీఎల్ సంతోష్ రెండు రోజుల క్రితం బాహాటంగానే హెచ్చరించారు. దీన్నిబట్టి జరగబోయే పరిణామాలను ఊహించవచ్చు.

## 2023 సంవత్సరం బి.సి .ఉద్యమాల సంవత్సరంగా చరిత్రలో మిగలాలి

### -జాతీయ బి.సి. సేనా సమావేశం డిమాండ్

హైదరాబాద్ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );2023 సంవత్సరంను బి.సి. ఉద్యమాల సంవత్సరామ్గా చరిత్రలో నిలిచిపోవాలని బి.సి.లకు అన్నీ రంగాలలో వ్యాఖ్యానీగా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో జనాభా ప్రకారా వాటా ఈవ్వలని జాతీయ బి.సి. సేనా సమావేశం డిమాండ్ చేసింది. నూతన సంవత్సరం సంధర్భంగా బి.సి. సేనా కోర్ కమిటీ సమావేశం బి.సి. భవన్ లో సంఘం అధ్యక్షులు బర్క కృష్ణ నాయకత్వంలో జరిగింది. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ రంగాలలో,స్థానిక సంస్థల ఎన్నికలలో , కేంద్రంలో 27 శాతం నుంచి 50శాతం పెంచాలని, చట్టసభలలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని అలాగే బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో బి.సి బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బి.సి లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలని కోరారు. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ ను తొలగించాలని, బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బర్కకృష్ణ, నీల వెంకటేష్, రాజ్ కుమార్, శ్రీశైలం, రాజేంధర్, మహేశ్, కుమార్, యాదగిరి చారి,దీపిక తదితరులు పాల్గొనారు.



## నేడు108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెసును ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 31:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023వ సంవత్సరం లో జనవరి 3వ తేదీ నాడు ఉదయం 10 గంటల 30 నిమిషాల వేళ లో వీడియో కాన్ఫరెన్స్ మాధ్యం ద్వారా 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (ఐఎస్ సి) ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ఈ సంవత్సరం ఐఎస్ సి లో ప్రధానమైన ఇతివృత్తం గా "మహిళల కు సశక్తీకరణ కల్పన తో సహా నిరంతర అభివృద్ధి సాధన కోసం విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక విజ్ఞానం అండదండ లను పొందడం" అనే దానిని ఎంపికచేయడమైంది. ఈ మహాసభ నిర్వహణ క్రమం లో నిరంతర అభివృద్ధి, మహిళ ల సశక్తీకరణ మరియు వీటిని సాధించడం లో విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక విజ్ఞానం ల పాత్ర అనే అంశాల పై చర్చ లు చోటు చేసుకోనున్నాయి. ఈ మహాసభ లో పాల్గొనే మహిళల కు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీయరింగ్, మేథమేటిక్స్ (ఎస్ టిఇఎమ్) సంబంధి విద్య, పరిశోధన పరమైన అవకాశాలు, ఇంకా ఆర్థిక భాగస్వామ్యం వరకు సమానమైన అవకాశాల ను అందజేసే పద్ధతుల ను వెతికే ప్రయాసల తో పాటు గా శిక్షణ, పరిశోధన మరియు పరిశ్రమ రంగాల లోని ఉన్నత స్థాయిల లో మహిళల యొక్క సంఖ్య ను పెంపు చేయడం కోసం అనుసరించవలసిన మార్గాల పైన కూడా చర్చల ను మరియు వాదోపవాదాల ను జరపనున్నారు. విజ్ఞాన శాస్త్రం లో మరియు సాంకేతిక విజ్ఞానం లో మహిళ ల తోడ్పాటు ను కళ్లకు కట్టేటందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రదర్శనల లో భాగం గా ప్రసిద్ధ మహిళా శాస్త్రవేత్త లు ఉపన్యాసాల ను ఇస్తారు.

ఐఎస్ సి తో పాటు గా అనేక ఇతర కార్యక్రమాల ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. బాలల్లో విజ్ఞాన శాస్త్ర సంబంధమైన ఆసక్తి ని మరియు స్వభావాన్ని ప్రోత్సహించడంలో సాయపడేందుకు గాను చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెసు ను కూడా నిర్వహించడం జరుగుతుంది. ఇక ఫార్మర్స్ సైన్స్ కాంగ్రెస్ యేమో బయో- ఇకానమి ని మెరుగుపరచడానికి మరియు వ్యవసాయం వైపునకు యువతీయువకుల ను ఆకర్షించడానికి ఒక వేదిక ను అందించనుంది. ట్రైబల్ సైన్స్ కాంగ్రెసు ను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ట్రైబల్ సైన్స్ కాంగ్రెస్ ఆదివాసి మహిళల సశక్తీకరణ పైన కూడా శ్రద్ధ ను వహిస్తూనే, స్వదేశీ ప్రాచీన జ్ఞాన ప్రణాళిక మరియు అభ్యాసం తాలూకు విజ్ఞాన శాస్త్ర పద్ధతుల ను చాటిచెప్పేందుకు ఒక వేదిక ను కూడా అందించనున్నది.ఈ విధమైనటువంటి కాంగ్రెస్ యొక్క ఒకటో సమావేశాన్ని 1914వ సంవత్సరం లో ఏర్పాటు చేయడమైంది. ఐఎస్ సి తాలూకు 108వ వార్షిక సభ ను రాష్ట్రసంత్ తుక్ డోజి మహారాజ్ నాగ్ పుర్ యూనివర్సిటి లో నిర్వహించడం జరుగుతుంది. ఈ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం లో తన శతాబ్ది ని కూడా జరుపుకొంటోంది

## ప్రదాని మోదీపై మరోసారి విరుచుకుపడ్డ నితీశ్ కుమార్



పట్నా జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రదాని మోదీపై మరోసారి విరుచుకుపడ్డారు. న్యూ ఇండియాలో నూతన జాతిపిత ఏం ఉద్ధరించారని ఫైరయ్యారు. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి అమృతా ఫడ్నవీస్ ఓ సమావేశంలో మాట్లాడుతూ.. నూతన భారత దేశానికి కొత్త జాతిపిత ప్రధాని మోదీ అని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై సీఎం నితీశ్ కుమార్ స్పందించారు.దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆరెస్సెస్ వాళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆర్ఎస్ఎస్ వారి పాత్ర ఏమీ లేదన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్రను మనం మర్చిపోగలమా? అని ప్రశ్నించారు. 'కొత్త దేశానికి కొత్త జాతిపిత' దేశానికి మీరేం చేశారని నిలదీశారు. చెప్పుకోదగినదేమైనా చేశారా అని వ్యాఖ్యానించారా. బీజేపీ పాలనలో కొత్త టెక్నాలజీ అభివృద్ధి అయింది అంతే అని విమర్శించారు. దేశంలో మీడియాకు స్వేచ్ఛ లేదు, ప్రతిపక్షాల వ్యాఖ్యలు ప్రసారమవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.గత నెల 21న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అమృతా ఫడ్నవీస్.. ఈ దేశానికి ఇద్దరు జాతిపితలు ఉన్నారు. గత కాలపు భారత దేశానికి జాతిపిత మహాత్మా గాంధీ అయితే, నూతన భారత దేశానికి జాతిపిత నరేంద్ర మోదీ అన్న అన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరనున్న ఏపీ కీలక నేతలు

హైదరాబాద్ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)(;: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీపై దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఏపీలో బీఆర్ఎస్ పాత్రపై రకరకాల ఉహాగానాలు వినిపిస్తోన్నాయి. ప్రధాన పార్టీలకు చెందిన కొందరు నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. తాజాగా ఏపీలోని ముగ్గురు కీలక నేతలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. జనసేన నేత తోట చంద్రశేఖర్ సోమవారం మధ్యాహ్నం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారని సమాచారం. అలాగే మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, పార్థసారథి బీఆర్ఎస్‌లో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది.బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడిగా మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్ పరిశీలనలో ఉన్నారు. తోట చంద్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం ద్వారా– ఏపీలో బలంగా ఉన్న కాపు సామాజిక వర్గం ఓటు బ్యాంకును ఎఫెక్ట్ చేసేలా కేసీఆర్ వ్యూహం రచించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన చంద్రశేఖర్ కాపు సామాజిక వర్గానికి చెందినవారు. ఆయన పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడ్ని చేస్తే కాపుల్లో కొందరు బీఆర్ఎస్ వైపునకు ఆకర్షితులవుతారని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

తోట చంద్రశేఖర్ గతంలో వైసీపీలో పని చేశారు. 2014లో ఏలూరు లోక్ సభ నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగి.. టీడీపీ అభ్యర్థి మాగంటి బాబు చేతిలో పరాజయం పాలయ్యారు. ఆ తరువాత జనసేనలో చేరారు. 2019 ఎన్నికల్లో గుంటూరు వెస్ట్ నుంచి పోటీ చేసినా.. ఫలితం దక్కలేదు.

## గ్యాస్ సిలిండర్‌పై రూ.25 పెంపు

న్యూఢిల్లీ జనవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన మొదటి రోజే గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం చేదువార్త అందించింది. ఇప్పటికే పెరిగిన ధరలతో అల్లాడుతున్న ప్రజలపై మరో భారం మోపింది. వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌పై రూ.25 వడ్డించింది. పెరిగిన ధరలు తక్షణమే అమల్లోకి వస్తాయని దేశీయ చమురు మార్కెటింగ్ సంస్థలు (రాఓఅబ) ప్రకటించాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1768కి చేరింది. ఇక ముంబైలో రూ.1721కి పెరిగింది.తాజా పెంపుతో కోల్‌కతాలో రూ.1870కి, చెన్నైలో రూ.1917కి చేరింది. కాగా, గృహావసరాలకు వినియోగించే 14 కిలోల గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పులు చేయలేదు. ప్రస్తుతం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1105గా ఉన్నది.



# మానవత్వం చాటుకున్న మాడిశెట్టి కృపల్

## -బాధిత కుటుంబానికి ఆర్ధిక సాయం

రాజన్న సిరిసిల్ల, జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): ప్రముఖ వ్యాపారవేత్త వేములవాడ పట్టణానికి



చెందిన మాడిశెట్టి కృపల్ తన మానవత్వాన్ని చాటుకున్నారు...చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఇల్లంతకుంట ప్రవీణ్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు... ప్రవీణ్ కు మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది.. ప్రవీణ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో అతని భార్య , ఏడాది కూతురు ఇంటి పెద్దను కోల్పోయి అనాధలు అయ్యారు..... భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త మాడిశెట్టి కృపల్ తన కుమారుడి పుట్టినరోజు సందర్భం గా సోమవారం... బాధిత కుటుంన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు 2 వేల నగదును అందజేసి తన మంచి మనసును చాటుకున్నారు... ఈ కార్యక్రవంలో చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్, గ్రామస్తులు గణేష్, అంజి, శ్రీనివాస్ పాల్గొన్నారు

# శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా తెప్పోత్సవాలు ప్రారంభం

తిరువతి, జనవరి 2 తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయంలో తెప్పోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శ్రీ వినాయకస్వామి, శ్రీ చంద్రశేఖరస్వామి తెప్పపై విహరించి భక్తులను అనుగ్రహించారు. తెప్పోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు తెప్పోత్సవం కన్నులపండుగగా జరిగింది. విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీ వినాయకస్వామి, శ్రీ చంద్రశేఖరస్వామి కపిలతీర్థం పుష్కరిణిలో ఐదు చుట్లు తిరిగారు. విశేష సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. ఈ సందర్భంగా తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు.

రెండో రోజు శ్రీ సుబ్రమణ్యస్వామి ఐదు చుట్లు, మూడో రోజు శ్రీ సోమస్కందస్వామి ఐదు చుట్లు, నాలుగో రోజు శ్రీ కామాక్షి అమ్మ ఏడు చుట్లు, ఐదో రోజు శ్రీ చండికేశ్వరస్వామి, శ్రీ చంద్రశేఖర స్వామి తెప్పలపై తొమ్మిది చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ పార్థసారది తోపాటు పలువురు అధికారులు, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోంది. గ్రామ పంచాయతీలకు వచ్చిన వేల కోట్ల రూపాయల నిధులను వేరే అకౌంట్లకు బదిలీ చేసింది. గ్రామ పంచాయతీలకు ప్రతి నెల స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి మౌలిక సదుపాయాల కల్పనకు, జీత భత్యాలకు, అత్యవసరాల గురించి విడుదల చేయాల్సిన 250 కోట్ల రూపాయలు 7 నెలలుగా నిలిపివేయడంతో గ్రామ పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ పరిస్థితులలో గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ ల హక్కుల సాధన కోసం టీపీసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు జనవరి 2వ



తేదీన ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్వహించిన తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్తున్న తరుణంలో హౌస్ అరెస్ట్ చేయడన్ని తీవ్రంగా ఖండించారు

ఢిల్లీ నుండి పల్లెల వరకు నేరుగా నిధులను మంజూరు చేసింది ఆనాడు రాజీవ్ గాంధీ గారు కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు.

అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు

వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి అర్బన్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, సర్పంచులు సోయినేని కరుణాకర్, కదిరే రాజ్ కుమార్, నాయకులు బొడ్డు రాములు, చిలివేరి శ్రీనివాస్ గౌడ్ ,ఎడవెల్లి అనిల్, తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

## - మంత్రి కే తారక రామారావు మార్గదర్శనంలో జిల్లా ను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు సోమవారం వెల్లువెత్తాయి.

ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ లు టి శ్రీనివాస్ రావు, పవన్ కుమార్, జిల్లా అధికారి రణధీర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గౌతమ్ రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసచారి, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్ , జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు వినోద్, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధా కిషన్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ ఉపేందర్ రావు , జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ తదితరులు జిల్లా కలెక్టర్ ను కలిసి కొత్త సంవత్సర శు



భాకాంక్షలు తెలిపారు.

వీరితో పాటు జిల్లా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కలెక్టరేట్ విభాగాల బాధ్యులు, ఉద్యోగులు, సిబ్బంది, తహశీల్దార్ లు, ఎంపిడివో లు, ప్రజలు జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. ..ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ప్రభావ వంతంగా అమలయ్యేలా కృషి చేయాలన్నారు. ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనుల వేగిరం చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు.మంత్రి కే తారక రామారావు మార్గదర్శనంలో జిల్లాను అన్నీ రంగాల్లో మేటిగా నిలిపేందుకు అధికారులు పునరంకితం కావాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు.

# జాతీయ స్థాయి ఉత్తమ బోధన పురస్కారం అందుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీనివాస్

## - శ్రీనివాస్ ను సన్మానించిన ప్రిన్సిపల్, అధ్యాపక బృందం





రాజన్న సిరిసిల్ల, జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): స్థానిక అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ కి జాతీయ స్థాయి ఉత్తమ బోధన పురస్కారం లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 17 న పంజాబ్ లోని లూధియానా కి చెందిన కైట్స్ క్రాఫ్ట్స్ ప్రొడక్షన్ సంస్థ వారు అత్యుత్తమ బోధనకు ఆయనకి గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డు (జి ఈ ఏ )2022 అవార్డును అందించినట్లు తెలిపారు.జాతీయ స్థాయి పురస్కారం అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని, దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అధ్యాపకుడూ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ సంతోషం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల ప్రిన్సిపాల్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు రాజేష్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ అప్సారీ ఉస్మాని, డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ ఎన్. రమాదేవి, కె. రాజేశ్, డాక్టర్ ఎమ్. ప్రభాకర్, డాక్టర్ నీలం శ్రీనివాసులు, వై. నారాయణ, వై. నర్సయ్య, డాక్టర్ కె.వై. కరుణ, మధుబాబు, దీపిక, డాక్టర్ అర్జున్, రమేశ్ బాబు, ఫకీర్ బాబా, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఆయునని శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

# వైకుంఠ ఏకాదశి, సందర్భంగా భక్తులతో పోటెత్తిన దేవాలయాలు

విజయవాడ/హైదరాబాద్ జనవరి 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులతో దేవాలయాలు పోటెత్తుతున్నాయి. తెలుగు రాష్ట్రాలలోని లోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిస్తున్నారు. వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశని, స్వర్గద్వార ఏకాదశి అని పిలుస్తారు. శ్రీమహావిష్ణువునకు నెలవైన వైకుంఠంలోని వాకిళ్లు ఈరోజునే తెరుచుకుంటాయి కాబట్టి దీన్ని వైకుంఠ ఏకాదశి అంటారు. దక్షిణాయనం ప్రారంభం ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు పాల కడలిలో యోగనిద్రకు ఉపక్రమించిన నారాయణుడు కార్తీక శుద్ధ ఏకాదశి రోజు మేల్కొంటారు. ఇలా మేల్కొన్న స్వామిని దర్శించుకోవడానికి పుష్యమాస శుక్లపక్ష ఏకాదశి నాడు ముక్కోటి దేవతలూ వైకుంఠానికి చేరుకుంటారు. అందుకే దీనిని ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారు. దక్షిణాయణంలో చనిపోయిన పుణ్యాత్ములకు ఈ రోజునే స్వర్గంలోకి ప్రవేశించే అవకాశం కల్పిస్తారు. కాబట్టి స్వర్గద్వార ఏకాదశి అని అంటారు.

# అల్ఫోర్స్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు సంక్రాంతి పండుగ



కరీంనగర్, జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): సోమవారం స్థానిక వావిలాపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ లో అట్టహాసంగా పల్లె వాతావరణం ఉట్టిపడేవిధంగా ఏర్పాటుచేసినటువంటి అల్ఫోర్స్ ముందస్తు మకరసంక్రాంతి సంబరం ఘనంగా జరిగాయి. కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అంతకుముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ గౌరీ మాత విగ్రహానికి పూల మాల వేసి జ్యోతి ప్రజలన చేసి వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ద్వారా సాంప్రదాయాల పరిరక్షణ సందేశాన్ని అందజేయచ్చునని మరియు పండుగల విశిష్టతను వ్యాపింపచేసిన వారమవుతామని తెలుపుతూ సంక్రాంతి పల్లెల్లో చాలా గొప్పగా భేదభావాలను పక్కన పెట్టి ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటూ, వాయనాలు ఇచ్చుకుంటు. మధురానుభూతిని ఆశ్వాదిస్తారని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పండుగల యొక్క ప్రాచూర్యం మరింత పెంచవలసిన అవసరం ఉన్నదని తద్వారా పండుగల యొక్క వైభవాన్ని తెలిపిన వారమవుతామని చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు సాసంస్కృతిక మరియు వివిధ పండుగలను తెలుపబడే కార్యక్రమాలను విశేషంగా చేపడుతున్నామని తెలుపుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేషంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపటుతున్నామని చెప్పారు.అందులో భాగంగానే నేడు పాఠశాలలో వివిధ రంగుల దుస్తుల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగినదని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సంక్రాంతి తెచ్చింది సంబరం, ఊరంత కదిలిందే మనపండుగకు నృత్యాలు చాలా ఆకర్శించాయి. ప్రత్యకంగా విద్యార్థులు చేపట్టిన సంక్రాంతి సంతోషాన్ని తెచ్చింది అనే నాటకాన్ని ఆలోచింపచేసింది.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు వివిధ రంగురంగుల, సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగల వాతావర్ణాన్ని రెట్టింపుచేసారు. పల్లె వాతావర్ణం కన్నులకు కట్టేవిధంగా ఏర్పాటు చేసినటువంటి పొలం, పిండి వంటల తయారీ, నారు వేయడం, గంగిరెద్దుల ఆటలు మరియు బసవన్న చేష్టలు అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలోని డాటా ఎంట్రీ ఆపరేటర్స్‌కు కంటి వెలుగు కార్యక్రమం

ములుగు , జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): ఈరోజు స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని డాటా ఎంట్రీ ఆపరేటర్స్ కు కంటి వెలుగు కార్యక్రమం అప్లికేషన్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రవాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్స్ విజయవంతం చేయాలని,శిక్షణలో అన్ని విషయాలను పూర్తిగా తెలుసుకోవాలని ,కంటి వెలుగు క్యాంపు సందర్భంగా పేషెంట్లకు సంబంధించిన వివరాలన్నీ చక్కగా కంటి వెలుగు యాప్ లో పొందుపరచాలని, టెక్నికల్ ఇష్యూస్ ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ డాటా మేనేజర్ ప్రవీణ్ కు తెలియజేసి నివృత్తి చేసుకోవాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండవ సారి చేపడుతున్న ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని లబ్ధిదారులకు అందేలా చూడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. ఈ యొక్క శిక్షణలో డిస్ట్రిక్ట్ డాటా మేనేజర్ ప్రవీణ్ డాటా ఎంట్రీ ఆపరే టర్స్ కి యాప్ ని ఎలా ఉపయోగించాలి, కంటి వెలుగు కార్యక్రమంలో లబ్ధిదారులకు సంబంధించిన డాటా ను ఎలా ఎంట్రీ చేయాలి అనేదాన్ని దృశ్య మాధ్యమంగా మెథడ్ లో తెలియజేశారు .కొత్తగా డాటా ఎంట్రీ ఆపరేటర్స్ గా వచ్చిన వారికి కంటి వెలుగు కార్యక్రమం పై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం సరిత ఆప్తాల్ మజిస్ట్ రాజన్న , ఊఇ భాస్కర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జన సందోహం నడుమ మంత్రి పువ్వాడ

## - సాదర స్వాగతం పలికిన మహిళలు

ఖమ్మం, జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): విద్యుత్, త్రాగునీరు, పారిశుద్యం, గుంతల పూడిక, వృద్ధుల పెన్షన్లు, డ్రెయిన్లు తదితర సమస్యల పరిష్కారంకై మున్సిపల్ కమిషనర్ కు ఆదేశం రెండవ రోజు వాడ వాడకు పువ్వాడ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పువ్వాడస్థానిక సమస్యలు తక్షణ పరిష్కారం అయ్యే విధంగా రూపొందించిన కార్యక్రమం వాడ వాడకు పువ్వాడ కార్యక్రమం రెండవ రోజు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఖమ్మం నగరం 38వ డివిజన్ ఖిల్లాలో మంత్రి పువ్వాడ నేరుగా ఇంటింటిని వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో గల పూర్వ బావి, రోడ్డు పై ఉన్న ట్రాన్స్ఫార్మర్ లు, అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వలు, ఆసరా పెన్షన్ లు, స్మశాన వాటిక తదితర అంశాలపై స్థానిక ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా పనులను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి ని అదేశించారు. అర్హులై ఉండి చిన్న చిన్న సమస్యలు ఉంది ఆసరా పెన్షన్ పొందలేని వారికి తగు సూచనలు చేసి వారికి పెన్షన్ వచ్చే లా చేయలని మంత్రి అదేశించారు. ప్రభుత్వం ఎంతో చిత్త శుద్దితో పేదలకు ఆసరాగా ఉండేందుకు ఇస్తున్న ఆసరా పెన్షన్ ను ఇస్తుంటే ఆయా ఫలాలను అందివ్వకపోతే అధికారులు ఎం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట కొత్త సైడ్ కాల్వలకు ప్రతిపాదనలు సిద్ధం



చేయలని మున్సిపల్ అధికారులను అదేశించారు. డివిజన్ మధ్యలో ఉన్న పాత బావి దుర్గంధం వెదజల్లుతూ ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా ఉందని ప్రజల విజ్ఞప్తి మేరకు సమస్య పరిష్కార దిశగా ప్రత్యామ్నాయ పనులు ఎర్పాటు చేయలని సూచించారు. డివిజన్ లోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలను మంత్రి పువ్వాడ సందర్శించారు. విద్యార్థులకు కనీస సదుపాయాలు, పాఠశాల ఆధునీకరణ కు తన సీడీపీ నిధుల నుండి మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. పాఠశాల తరగతి భవనంకు రంగులు వేయించి వాల్ ప్రాజెక్ట్ క్రింద చిత్రాలను వేయించాలని అధికారులకు సూచించారు.

వాడ వాడ పువ్వాడ కార్యక్రమానికి మంత్రి కెటిఆర్ రూ.20కొట్లు మంజూరు చేశారని ఆయా నిధుల నుండి డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలకు ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా లేదా అని స్వయంగా పర్యవేక్షించే అవకాశం కలిగిందన్నారు.

మంత్రి వెంట మున్సిపల్, విద్యుత్, పబ్లిక్ హెల్త్, పోలీస్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు

# శ్రీవారిని దర్శించుకున్న సండ్ర దంపతులు



ఖమ్మం, జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అర్ధరాత్రి 12.5 గంటలకి వైకుంఠ ద్వారం ద్వారా దర్శనమిచ్చిన శ్రీవారిని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దంపతులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు వైకుంఠ ద్వార ప్రదక్షణ చేసి స్వామివారి మొక్కులని చెల్లించుకున్నారు.

గోవింద నామస్మరణ చేసుకొని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతియటా వైకుంఠ ఏకాదశికి శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీ అని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. శ్రీవారి ఆశీస్సులతో ప్రజల దీవెనలతో ప్రజోపయోగ పనులు నిర్వహిస్తానన్నారు.

# తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ వర్చువల్ విధానంలో ప్రారంభం



ములుగు , జనవరి 2 (నేటినిజం ప్రతినిధి): న్యాయ సేవాధికార సంస్థను జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈరోజు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ వర్చువల్ విధానంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ పి.నవీన్ రావు మరియు హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి-కం-చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ములుగు పి.వి.పి. లలిత శివజ్యోతిగారు , సీనియర్ సివిల్ జడ్జి మరియు డి.ఎల్. ఎస్.ఏ కార్యదర్శి టి. మాధవి గారు,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి.రామ మోహన్ రెడ్డి గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి . జె.సౌఖ్య గారు పాల్గొన్నారు. ములుగు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలుగు చంద్రయ్య, సెక్రెటరీ కొండి రవీందర్, ట్రెజరర్ బానోత్ స్వామి దాస్, ఏ పి పి పావని,న్యాయవాదులు వై నర్సిరెడ్డి, ఎం వినయ్ కుమార్,సిహెచ్ వేణుగోపాల్ చారీ,ఎం వెంకటేశ్వరావు, రంగోజు బీక్షపతి,మేకల మహేందర్ కే. సునీల్ కుమార్, బి శ్యామ్ ప్రసాద్, మరియు జూనియర్ న్యాయవాదులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.